
తార్నాక సెయింట్ ఆన్స్ స్కూల్లో ఓటేసిన డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి



మొదటి సారి ఓటేసి సిరా గుర్తు చూపుతున్న యువత


మహేంద్రాహిల్స్‌లో ఓటేసిన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ


తిరుమలగిరిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పట్నం సునీత మహేందర్ రెడ్డి


సీతాఫల్‌మండిలో ఓటుహక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ సామల హేమ, కుటుంబ సభ్యులు


నాగార్జుననగర్ కమ్యునిటీ హాల్లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మేయర్ బండా కార్తీకచంద్రారెడ్డి


కంటోన్మెంట్ నియోజకవర్గంలోని సెయింట్ ప్యాట్రిక్స్ పాఠశాలలో రాచకొండ సీపీ తరుణ్ జోషి


విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్


పోలింగ్ కేంద్రాలను సందర్శించిన నగర సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి


కుటుంబసభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న బోర్డు సీఈవో మధుకర్ నాయక్


తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు

అవగాహన కల్పించినా అంతంత మాత్రమే!

- ముగిసిన సార్వత్రిక సమరం
- లష్కర్, సనత్‌నగర్‌లో తగ్గిన పోలింగ్ శాతం
- బస్తీల్లో పోటెత్తినా ఓటర్లు
- గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం: ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు అవగాహన సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించినా ప్రజల్లో మాత్రం ఎలాంటి చైతన్యం రాలేదు. గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ సారి ఓటింగ్ శాతం తగ్గినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉదయం 7 గంటల నుంచే యువ ఓటర్లు పోలింగ్ కేంద్రాల ముందు బారులుతీరారు. 8 నుంచి 11 గంటల వరకు మందకొడిగా సాగిన పోలింగ్ ఆ తర్వాత పుంజుకుంది. పోలింగ్ ముగిసే సరికి 51.74 శాతం అయినట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలోని పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలోని ఓటర్లు బారులు తీరడం కనిసించింది. కాలనీల ఓట్లు, రైల్వే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద అంతంతమాత్రంగానే కనిపించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ఓటర్లుగా ఉన్న రైల్వే కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఎప్పటి మాదిరిగానే పోలింగ్ స్టేషన్లకు రాలేదు.

సుడిగాలి పర్యటనలు..

బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి టీ.పద్మారావుగౌడ్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేసి పోలింగ్ తీరుపై ఆరా తీశారు. సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ ప్రాంతాల్లో పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్ నేతత్వంలో సహాయ ఎన్నికల అధికారులు ఎల్లారెడ్డి, సుభాష్‌రావులు ఎన్నికల తీరును సమీక్షించారు.మెట్టుగూడ, బౌద్ధనగర్ ప్రాంతాల్లోని మూడు పోలింగ్ కేంద్రాల్లో ఆదిలోనే మూడు ఈవీఎంలు కొంతసేపు మొరాయించాయి. సాంకేతిక సమస్యలు పరిష్కరించిన అధికారులు ఆలస్యంగా పోలింగ్‌ను ప్రారంభించారు.

సనత్‌నగర్‌లో..

సనత్‌నగర్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 2,53,381 మంది ఓటర్లు ఉండగా సాయంత్రం 5 గంటల వరకు 42.5 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పలు కేంద్రాలను సందర్శించి ఓటరు సరళిని ప్రధాన పార్టీల నేతలు పరిశీలించారు. బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి స్థానిక నాయకులు లింగంపల్లి నర్సింగరావు, కంజర్ల సదాశివయాదవ్,నరేందర్, కేబుల్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులతో కలిసి పోలింగ్ బూత్‌లను పరిశీలించి పోలింగ్ తీరును పరిశీలించారు.

కంటోన్మెంట్లో 50 శాతం పోలింగ్..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 2,53,706 మంది ఓటర్ల కోసం 232 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి కాస్త మెరుగుపడింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే దాదాపు ఒక శాతం అధికంగా పోలింగ్ జరిగింది. ఆరు నెలల క్రితం నాటి ఓటర్ల కంటే కూడా 3 వేల మంది ఓటర్ల సంఖ్య పెరగడంతో పాటు ఒక శాతం అధిక ఓటింగ్ కారణంగా పోలైన ఓటర్ల సంఖ్య దాదాపు 4 వేలు పెరగనుంది. నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 2,50,668 కాగా, వీరిలో 1,23,297 (49.18 శాతం) మంది ఓటేశారు. సోమవారం జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో 2,53,706 మంది ఓటర్లకు గానూ, 50.2 శాతం మంది ఓటేసినట్లు సమాచారం. అంటే 1,27వేల పైచిలుకు మంది ఓటేసినట్లు తెలుస్తోంది. మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్‌లు పెద్ద సంఖ్యలో కేంద్రాల వద్ద సందడి చేశారు. అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో అన్ని పార్టీల ఏజెంట్‌లు మొబైల్ యాప్‌లను వినియోగించారు. ముఖ్యంగా ప్రత్యేక మినీ ప్రింటర్ల ద్వారా ఓటరు స్లిప్పులు ఓటర్లకు అందజేశారు.

పకడ్బందీ ఏర్పాట్లు

నియోజకవర్గ వ్యాప్తంగా ఎనిమిది వార్డులు, మోండా డివిజన్ పరిధిలో మొత్తం 132 ప్రాంతాల్లో 232 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 20 ప్రాంతాల్లోని 70 పోలింగ్ కేంద్రాలను పర్యావరణ హితంగా ఉండేలా 'ట్రిపుల్ ఆర్' పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు, ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు, దివ్యాంగులు, యువత ఆధ్వర్యంలో ఒక్కో పోలింగ్ కేంద్రం చొప్పున నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. వేసిన నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీటి సదుపాయం ఇతరత్రా అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. 2వేల మంది పోలింగ్ సిబ్బందితో పాటు వేల సంఖ్యలో పోలీసులతో బందోబస్తు కల్పించారు.

చిట్‌చాట్

అధికార పార్టీ నాయకులు రెజిమెంటల్‌బజార్‌లో ఓటర్లకు డబ్బులు పంచారు. కానీ ఇక్కడ ఉండే ఆ పార్టీకి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కూడా డబ్బులు తీసుకున్నారని చర్చానీయాంశం అయింది.

- కంటోన్మెంట్ బూత్‌లలో ఉదయం ఓటర్లు బారులు తీరగా మధ్యాహ్నం సమయంలో బూత్‌లన్నీ ఖాళీగా కనిపించాయి.
- సికింద్రాబాద్‌లోని షాపులు, హోటళ్లు తదితర దుకాణాలన్నీ మూసివేయడంతో కనీసం తినడానికి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.
- ప్రైవేటు సంస్థలకూ సెలవు ప్రకటించడం, పక్కన ఉండే ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ఓటర్లు, తెలంగాణాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఓటర్లు ఊర్లకు వెళ్లడంతో ప్రధాన రహదారులన్నీ ఖాళీగా కనిపించాయి.
- సనత్‌నగర్ ప్రభుత్వ రౌండ్‌టేబుల్ స్కూల్ వద్ద సత్యవతి అనే మహిళ తన ఓటు గల్లంతయ్యిందంటూ ఆందోళనకు దిగింది.

పోలింగ్ సరళి ఇలా..

సమయం	పోలింగ్ శాతం
ఉదయం 7–9వరకు	5.32
11 వరకు	13.75
మధ్యాహ్నం 1 వరకు	26.32
3 గంటల వరకు	36.22
పోలింగ్ ముగిసే వరకు	49.04

కార్లలో నోట్ల కట్టలు: అడ్డుకున్న బీజేపీ నేతలు

రసూల్‌పురా: కంటోన్మెంట్ ఉప ఎన్నికలో భాగంగా పోలింగ్ రోజు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కాంగ్రెస్ నేతలు నోట్ల కట్టలతో రెండు కార్లల్లో రసూల్‌పురా వల్లభాయ్‌పటేల్‌నగర్‌లో ప్రయత్నిస్తున్న వారిని బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. బేగంపేట ఏసీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో కాంగ్రెస్ నాయకులు రెండు కార్లలో వచ్చారు. సమాచారం అందుకున్న బీజేపీ నాయకులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఒకకారు వెళ్లిపోగా మరోకారును పోలీసులకు అప్పగించారు. కారును సోదా చేయాలని సీఐని కోరినప్పటికి ఎన్నికల సిబ్బంది వచ్చి సోదా చేస్తారని సీఐ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని బీజేపీ నాయకులు తెలిపారు. సీఐ సకాలంలో స్పందించినట్లయితే వేగంగా వెళ్లాకారు దొరికేదని చెప్పారు. కాంగ్రెస్ నాయకులను ప్రత్యక్షంగా పట్టించినప్పటికి కేసులు నమోదు చేయకపోవడం పట్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంశతిలక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.


ఓటేసి సిరా గుర్తు చూపుతున్న ఆదం సంతోష్


పోలింగ్ కేంద్రానికి వీల్‌చైర్‌పై వచ్చి ఓటేసిన వృద్ధురాలు


మోడల్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తార్నాక మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతిహరి


ఓటేసి సిరాగుర్తు చూపుతున్న ఓ కుటుంబం


ఓటేసిన బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిషాంక్


తుకారాంగేట్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ దంపతులు


సిరాగుర్తు చూపుతున్న కార్తీక్‌రత్నం, పృథ్వీరాజ్


తన ఓటు గల్లంతు అయ్యిందంటూ ఆందోళనకు దిగిన సత్యవతి


ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ కోశికే కిరణ్మయి కుటుంబ సభ్యులు


బోయిన్‌పల్లిలో ఓటేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి


వీల్‌చైర్‌లో వచ్చి ఓటేసిన 80 ఏళ్ల వృద్ధురాలు




పికెట్‌లో ఓటేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.శ్రీగణేశ్


బేగంపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి


ఓటుహక్కు వినియోగించుకున్న నాగులూరి నర్సింహా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు


ఓటు స్ఫూర్తిని చాటిన చింతల్ బస్తీ వాసులు

పికెట్‌లో ఓటేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత




ఓటేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళలు


సనత్‌నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న కొలను బాల్‌రెడ్డి


మహేంద్రాహిల్స్‌లో ఓటేసిన హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత


ఓటేసిన సదా కేశవరెడ్డి కుటుంబ సభ్యులు